**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 01.10.2023** **సమయం: 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అన్నారు.
3. 2 వేల రూపాయల నోట్లను బ్యాంకుల్లో మార్చుకునేందుకు గడువును ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు భారతీయ రిజర్వు బ్యాంకు వెల్లడించింది.
4. గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య నిన్న జరిగిన `ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్` వర్షం కారణంగా రద్దయింది.

------------------

**PM-VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహబూబ్నగర్ పర్యటన కోసం విస్తృత ఏర్పాట్లు జరిగాయి. మోదీ ఈ మధ్యాహ్నం హైదరాబాద్ మీదుగా మహబూబ్నగర్ చేరుకుని, 13 వేల కోట్ల రూపాయిల పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. వాటిలో కొన్నిటికి శంకుస్థాపన చేస్తారు. చమురు సంస్థ - HPCL 2 వేల 661 కోట్ల రూపాయిల ఖర్చుతో నిర్మించిన హసన్ - చర్లపల్లి LPG పైప్‌లైన్ ను జాతికి అంకితం చేస్తారు. దీనివల్ల మరో 37 లక్షల మంది పైగా వినియోగదారులకు LPG గ్యాస్ అందించే వీలవుతుంది. కృష్ణపట్నం - హైదరాబాద్ మధ్య 'మల్టీ ప్రొడక్ట్ పైప్‌లైన్' నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 19 వందల 32 కోట్ల రూపాయిలతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు తో డీజిల్, పెట్రోల్, కిరోసిన్, జెట్ ఫ్యూయల్ సులభంగా రవాణా అవుతాయి. మునీరాబాద్-మహబూబ్‌నగర్ మధ్య 505 కోట్ల రూపాయిలతో నిర్మించిన 'జక్లేర్-కృష్ణ' కొత్త రైలు మార్గాన్ని జాతికి అంకితం చేస్తారు. కాచిగూడ - రాయచూర్ - కాచిగూడ' డెమూ రైలు సర్వీస్ తో పాటూ, సూర్యాపేట-ఖమ్మం మధ్య 2 వేల 457 కోట్ల రూపాయిలతో నిర్మించిన నాలుగులైన్ల రహదారినీ మోదీ ప్రారంభిస్తారు. మరో 6 వేల 4 వందల పైగా కోట్ల రూపాయిలతో ప్రతిపాదించిన రోడ్డు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి పునాదిరాయి వేస్తారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 81 కోట్ల రూపాయిలతో నిర్మించిన స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, స్కూల్ ఆఫ్ మేథమెటిక్స్ & స్టాటిస్టిక్స్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ & కమ్యూనికేషన్స్ మొత్తం నాలుగు భవనాలను కూడా ప్రధానమంత్రి వర్చ్యువల్ గా ప్రారంభిస్తారు. ---MSL

------------------

**ADD PM VISIT-TELANGANA**

మంగళవారం నాడు నిజామాబాద్ జిల్లాలో 8 వేల 21 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, మరికొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. రామగుండంలో 6 వేల కోట్ల రూపాయలతో నిర్మించిన అత్యాధునిక NTPC 800 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను నరేంద్ర మోదీ జాతికి అంకితం చేస్తారు. ఈ ప్లాంట్ లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 85 శాతాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే వినియోగిస్తారు. ఈ ప్రాజెక్ట్ ఉత్తర-దక్షిణ గ్రిడ్ అనుసంధానంతో పాటు ప్రత్యక్ష,

పరోక్ష ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. **NSD**

-----------------

**REV. GUJ-AMIT SHAH**

సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అన్నారు. గుజరాత్ గాంధీనగర్ లో త్రాగడ్ నియోజకవర్గంలో 16 వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు అమిత్ షా నిన్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన.. జీ20 సమావేశాలు, చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లు, కొత్త పార్లమెంట్ భవన నిర్మాణం, చంద్రయాన్ 3 మిషన్ విజయవంతం కావడం లో ప్రధాన మంత్రి  దూరదృష్టి, కృషి ఉన్నాయన్నారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా దేశంలోని కళాకారులకు పని దొరుకుతుందని హోంమంత్రి చెప్పారు.  2024లోపు దేశంలో కనీసం 5 శాతం పచ్చదనాన్ని పెంచాలని ప్రజలకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు. **NSD**

-----------------

**RBI EXTENDS DEADLINE**

2 వేల రూపాయల నోటును బ్యాంకుల్లో మార్చుకునేందుకు గడువును అక్టోబర్ 7వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. సెప్టెంబర్ 30 తేదీని నోట్ల మార్పిడికి ఆఖరు తేదీగా RBI గతంలో నిర్ణయించింది. అయితే పరిస్థితులను పునః పరిశీలించిన మీదట గడువును మరో వారం పొడిగించాలని నిర్ణయించారు. బ్యాంకుల నుంచి అందిన సమాచారం ప్రకారం 3.5 లక్షల కోట్ల విలువైన 2 వేల నోట్లు బ్యాంకులకు చేరుకున్నాయి. ఇంకా 0.14 లక్షల కోట్ల విలువైన 2 వేల నోట్లు సర్క్యులేషన్ లో ఉన్నాయి. ఈ లెక్కన ఈ ఏడాది మే 19వ తేదీ వరకు 96 శాతం నోట్లు వెనక్కి వచ్చినట్లు RBI వెల్లడించింది. అయితే అక్టోబర్ 1 నుంచి ఈ నోటుతో ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరిపేందుకు అనుమతి లేదని కేవలం RBI శాఖల్లో నోటును మార్చుకునేందుకు అనుమతినిస్తున్నట్లు RBI గతంలోనే ప్రకటించింది. **NSD**

-----------------

## EVE PM SANKALP SAPTAAH

బ్లాక్ స్థాయిలో పౌరుల జీవన ప్రమాణాల నాణ్యత పెంచేందుకు ఆశావాహ బ్లాకుల కార్యక్రమం అమలు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సంకల్ప్ సప్తాహ్ పేరుతో న్యూఢిల్లీలో ఆశావాహ బ్లాకుల విశిష్ట వారోత్సవాన్ని నిన్న ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ... దేశంలో 329 జిల్లాల్లోని 500 ఆశావాహ బ్లాకులలో పరిపాలన మెరుగుపరచి, జీవన నాణ్యత పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. దేశ చరిత్రలో అత్యుత్తమ పది కార్యక్రమాలలో ఆశావాహ బ్లాకుల కార్యక్రమం పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని  మోదీ అన్నారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం 112 జిల్లాల్లో 25 కోట్లమంది ప్రజల జీవితాలను మార్చివేసిందని ప్రధానమంత్రి చెప్పారు. జిల్లాల కార్యక్రమం అయిదేళ్లు పూర్తి చేసుకోకుండానే సుపరిపాలనకి చెందిన మౌలిక లక్ష్యాలపై దృష్టి సారిస్తే అత్యంత క్లిష్టమైన సవాళ్లను కూడా అధిగమించవచ్చని ఈ పథకం రుజువు చేసిందని ప్రధానమంత్రి అన్నారు.

న్యూఢిల్లీలోని భారత మండపంలోజరిగిన ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి మూడు వేల మంది పంచాయతీ, బ్లాక్ స్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దృశ్యమాధ్యమం ద్వారా 2 లక్షల మంది గ్రామ, బ్లాక్ స్థాయి కార్యకర్తలు, రైతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ దేశవ్యాప్త కార్యక్రమమాన్ని ప్రధానమంత్రి ఈ ఏడాది జనవరి 7వ తేదీన ప్రారంభించారు.   **NSD**

------------------

## CRICKET: IND VS ENG

గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య నిన్న జరిగిన ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. అంతకుముందు, భారత కెప్టెన్ రోహిత్ శర్మ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే వర్షం వల్ల ఆట ఆలస్యంగా మొదలైంది. వర్షం కొనసాగుతూనే ఉండడంతో, అంపైర్లు సాయంత్రం 6 గంటలకు కొంచెం ముందుగా మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించారు. అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లో ప్రారంభమయ్యే 50 ఓవర్ల ప్రపంచ కప్‌లో గ్రూప్ దశకు ముందు మొత్తం 10 జట్లు రెండు వార్మప్ మ్యాచ్‌లు

ఆడతాయి. ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ - న్యూజిలాండ్‌తో తలపడుతుంది. తమ మొదటి వార్మప్ మ్యాచ్‌కు ఒకరోజు ముందు భారత్‌కు చేరుకున్న ఇంగ్లండ్ జట్టు రేపు బంగ్లాదేశ్‌తో రెండవది, చివరి వార్మప్ మ్యాచ్ ఆడేందుకు గౌహతిలోనే ఉంటుంది. మంగళవారం నాడు నెదర్లాండ్స్‌తో జరిగే రెండో వార్మప్ మ్యాచ్ కోసం భారత జట్టు తిరువనంతపురం వెళుతుంది. **NSD**

-----------------

**PM VISIT-TELANGANA**

All arrangements are in place for Prime Minister Narendra Modi's visit to Mahabubnagar in Telangana later this afternoon. With a gap of one day, he will also visit Nizamabad on Tuesday. The Prime Minister will dedicate several development programs to the nation and will lay foundation stones for some other projects worth 21 thousand 566 crore rupees. These projects related to road and rail infrastructure, education, health, energy and electricity. The Prime Minister will reach Mahabubnagar via Hyderabad later this afternoon. He will dedicate to the nation the new railway line between 'Jakler-Krishna' built on Munirabad-Mahabubnagar section at a cost of 505 crore rupees. This will reduce the distance between Hyderabad and Goa by 102 kms. He will inaugurate Kachiguda - Raichur - Kachiguda' demu train service and the four lane highway between Suryapet-Khammam built at a cost of 2,457 crore rupees. The Prime minister will lay the foundation stone to several other road projects worth 6 thousand 400 crores rupees. The Prime minister will also dedicate to the nation, Hassan-Charlapally LPG pipeline built by HPCL at a cost of 2 thousand 661 crore rupees. This will enable 37 lakh more consumers to get LPG gas. Further, foundation stone will be laid for the construction of 'Multi Product Pipeline' between Krishnapatnam in Andhra Pradesh and Hyderabad. This project proposed at a cost of 1932 Crore rupees will easily transport and supply diesel, petrol, kerosene and jet fuel. The Prime Minister will also virtually inaugurate the buildings of School of Economics, School of Mathematics & Statistics, School of Management, School of Arts & Communications constructed at a cost of 81 crore rupees at Hyderabad Central University. Mr Modi will address a public meeting at Mahabubnagar in the evening. The Prime Minister will inaugurate some projects and dedicate a few others to the nation worth 8 thousand 21 crore rupees on Tuesday in Nizamabad. He will dedicate to the nation State-of-the-art NTPC 800 MW power plant built at a cost of 6 thousand crore rupees at Ramagundam. 85 percent of the electricity generated in it will be used in Telangana. The project will improve direct and indirect employment opportunities along with North-South grid connectivity.

**REV. GUJ-AMIT SHAH**

union home and cooperation minister amit shah said today that the union government is ensuring that no section of society is left behind in the journey of development. the minister was addressing a gathering after inaugurating and laying the foundation stone for various development works worth over 1600 crore rupees of ahmedabad municipal corporation and ahmedabad urban development authority at tragad loksabha constituency of gandhinagar in gujarat. he hailed prime minister narendra modi for the unprecedented achievements of the g20 summit, the historic women reservation bill, the new parliament building, and the successful landing of chandrayan 3 in a short period of three months. The home minister also hailed the pm vishwakarma yojana for the empowerment of artisans in the country. the minister on the occasion urged the citizens to contribute to increasing the green cover in the city by up to five per cent before 2024. the projects launched today include the inauguration of various water supply projects, sewage treatment plants, pink toilets, and foundation laying for the renovation work of five lakes in surrounding villages of ahmedabad. chief minister bhupendra patel was also present on the occasion. later today, the home minister will inaugurate the permanent campus of the national institute of pharmaceutical education and research spread over 60 acres of land at palaj in gandhinagar.

**EVE PM SANKALP SAPTAAH**

prime minister narendra modi today said the aspirational blocks programme strives to enhance citizens' quality of life at the block level. launching a unique week-long programme 'sankalp saptaah' in new delhi, mr modi said the programme aims to enhance the governance and improve the quality of life in 500 aspirational blocks spanning 329 districts across india. he further stated that in any list of the top 10 programmes of independent india, the aspirational district programme will figure in golden letters. he said the programme changed the lives of over 25 crore people in 112 districts and improved the quality of their life. he said adp has completed five years and is an example of good governance. he pointed out that the programme showed that if there is focus on basics of good governance, even challenging goals can be achieved. mr modi stressed that its success of aspirational districts programme will form basis of aspirational blocks programme.

the prime minister urged the secretaries of departments present on the occasion to work for rapid development of every state and handholding of backward districts. he asked them to identify 100 blocks in the country that are lagging behind in their respective departments and work towards improving the conditions. he insisted that all parameters of development would change once the 100 identified blocks move above the country's average. highlighting the role of state governments, the prime minister suggested identifying the 100 most backward villages and creating a

model to improve them which can be further replicated to develop the next 1,000 villages. mr modi said jan bhagidari or people’s participation has tremendous potential in finding solutions to problems. he pointed out that the 112 districts that were aspirational districts have now become inspirational districts.the prime minister also interacted with three block level officers from uttar pradesh, jammu and kashmir, and meghalaya. our correspondent report that the programme witnessed participation of about three thousand panchayat and block level people's representatives and functionaries from across the country. about two lakh people including block and panchayat level functionaries, farmers, and persons from other walks of life, also joined the programme virtually. ‘sankalp saptaah’ is linked to the effective implementation of aspirational blocks programme. the nationwide programme was launched by the prime minister on 7th january this year.

**CRICKET: IND VS ENG**

Persistent rain washed out the World Cup warm-up match between India and England at the Barsapara Cricket Stadium in Guwahati today. Earlier, India skipper Rohit Sharma won the toss and elected to bat first but rain delayed the start and it kept pouring in Guwahati. Later in the evening the umpires decided to abandon the match, a little before 6pm local time owing to inclement weather. All 10 teams will get to play two warm-up matches each before the group stage of the 50-over World Cup which gets underway in Ahmedabad on 5th October. Defending champions England will face New Zealand in the World Cup opener. England, who arrived in India a day before their first warm-up match, will remain in Guwahati to play their second and final warm-up game against Bangladesh on Monday. India will now fly to Thiruvananthapuram for their second warm-up match against the Netherlands on Tuesday.

**RBI EXTENDS DEADLINE**

Reserve Bank of India has extended the last date to exchange the 2,000 rupee denomination banknotes to October 7. In its statement, RBI said that the period specified for the withdrawal process has come to an end, and based on a review, it has been decided to extend the current arrangement for the deposit or exchange of Rs 2000 banknotes until October 07, 2023. According to the data received from banks, of the total value of Rs 3.56 lakh crore of Rs 2000 banknotes in circulation as on 19th May 2023, Rs 3.42 lakh crore has been received back leaving only Rs 0.14 lakh crore in circulation as at the close of business on 29th September, 2023. Thus, 96 percent of the Rs 2000 banknotes in circulation as on 19th May 2023 have since been returned. The Bank had, on May 19 announced the withdrawal of its highest value currency note, Rs 2,000, from circulation, adding that the notes will continue to be legal tender.

*************